నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

CHANGE OF NAME

★I, SAYED AFZALODDIN AHMED, S/o. SYED AZEEMUDDIN AHMED, R/o. 6-2-348/1, Hussainiura, Karimnagar, T.S. changed my name as SYED AFZALUDDIN AHMED S/o. SYED AZEEMUDDIN AHMED
NT-320752

★I, Thada Devender Reddy S/o. Thada Narayana Reddy R/o. 3-86, Korutlapet, Rajanna Sircilla have Changed my name as Thada Devareddy S/o. Narayana Reddy
NT-320752

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# యాభై రోజులు పనిచేయండి.. ఐదేండ్లు సేవ చేస్తాం

- చింతకుంటలో యువకులతో ఆత్మీయ సమ్మేళనం
- మంత్రి గంగులను మళ్లీ గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ
- చింతకుంట, గోపాల్‌పూర్ గ్రామాల యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

కార్పొరేషన్/ కొత్తపల్లి, అక్టోబర్ 13 : కొద్ది రోజులు మా కోసం పనిచేస్తే ఐదేండ్లు మీ కోసం సేవ చేస్తానని యువకులకు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హామీనిచ్చారు. యువతీయువకుల భవిష్యత్తుకు భరోసా తనదేనని, వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని చెప్పారు. మానేరు రివర్ ఫ్రంట్ వస్తే ఇంకా ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. కొత్తపల్లి మండల ప్రజలపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని, తనను నాలుగోసారి గెలిపిస్తే సేవకుడిగా ఉంటానన్నారు. తనకు ఓటు వేస్తే మీ కుటుంబ సభ్యుడికి ఓటు వేసినట్లుగానే భావించాలని సూచించారు. కొత్తపల్లి మండలంలోని చింతకుంట ఎస్వీఆర్ ఫంక్షన్‌హాల్‌లో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు అధ్యక్షతన శుక్రవారం జరిగిన యువకుల ఆత్మీయ సమ్మేళానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు 40 ఏండ్ల పాటు కరీంనగర్‌ను పాలించారని, అయినా కనీసం గ్రామానికి ఒక్క రోడ్డుకూడా వేయించలేదని గుర్తు చేశారు. తాను ఎన్నికల ప్రచార సందర్భంలో కనీసం బైక్‌పై కూడా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మెయిన్ రోడ్డును కలుపుతూ ప్రతి గ్రామానికి వేసిన రోడ్లు, ఇంటింటికీ తాగునీరు, 24 గంటల కరెంట్, పుష్కలమైన సాగునీరు సాధ్యమైందని చెప్పారు. దీనిని యువత గుర్తుంచుకోవాలని కోరారు. కొత్తపల్లి మండలంలో సుమారు ₹100 కోట్లతో పద్మనగర్ నుంచి ఒద్యారం వరకు ఫోర్‌లైన్, సెంట్రల్‌లైటింగ్, కరీంనగర్ నుంచి ఎలగందుల వరకు నేరుగా బ్రిడ్జి, ఖాజీపూర్‌లో ₹25 కోట్లతోపాటు ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం సంతృప్తినిచ్చిందన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ వారికి జవాబుదారీగా ఉన్నానన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనులు చేశానని, ఇప్పుడు కరీంనగర్‌లో గుంతలు పడ్డ రోడ్లు చూద్దామన్నా కనిపించడం లేదన్నారు. తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధిని చూసి ఓర్వలేని ఆంధ్రానాయకులు కాంగ్రెస్, బీజేపీ ముసుగుతో వచ్చి కుట్రలు చేస్తున్నారని, వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమైక్య పాలనలో నీళ్లు, వసతులు లేక అరిగోస పడ్డ పరిస్థితుల నుంచి స్వయం పాలనలో కాళేశ్వర జలాలతో నిండుగా పంటలు పండే స్థాయికి వచ్చామని తెలిపారు. రూ.వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయటంతో నియోజకవర్గంలోని నగరంతోపాటు, గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఉండాలంటే తెలంగాణకు సీఎం కేసీఆరే రక్షణ అని సూచించారు. పర్యాటకకేంద్రమైన ఎలగందుల గ్రామం నుంచి హైదరాబాద్‌కు నేరుగా రోడ్డు మార్గం వేయిస్తానన్నారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్‌ఫ్రంట్‌తో పాటు కరీంనగర్‌లో జరిగిన అభివృద్ధి హైదరాబాద్‌కు దీటుగా మారిందన్నారు. ఎన్నికలనగానే కరీంనగర్‌లో భూకబ్జాదారులు, పలు కేసుల్లో నిందితులు, రౌడీషీటర్లు పోటీ చేసేందుకు వస్తున్నారని, వారిని నమ్మవద్దని హితవు పలికారు. ఎంపీ సంజయ్ చేస్తున్న గంజాయి ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, గంజాయిని ఎవరైనా ప్రోత్సహిస్తారా? అని ప్రశ్నించారు. కరీంనగర్ గంజాయి రహితంగా ఉండాలని సీపీకి ఇంతకు ముందే చెప్పామని గుర్తు చేశారు. తనకు సోదర సమానుడైన యువనాయకుడు, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు నిజాయితీ, నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడిగా ఎదిగాడని, తనపై ఉంచిన నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను కడుపులో పెట్టుకుని కాపాడుకోవడం తమ బాధ్యత అని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో నాలుగోసారి ఎమ్మెల్యేగా మంత్రి గంగుల కమలాకర్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని, ప్రజల నుంచి ఆయనకు విశేషంగా వస్తున్న ఆదరణే ఇందుకు నిదర్శనమన్నారు. ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి కార్యకర్తకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి ఆపద వస్తే ఆదుకొనే ఏకైక నాయకుడు గంగుల కమలాకరేనని స్పష్టం చేశారు. మండలంలో ఆయన చేసిన అభివృద్ధి పనులతో 8కి 8 గ్రామాల ప్రజలు బీఆర్ఎస్‌వేపే ఉన్నారని, ఇక్కడ బీఆర్ఎస్ తప్ప మరోపార్టీకి చోటు లేదన్నారు. కరీంనగర్‌లో అభివృద్ధి కొనసాగాలంటే ఒక్కో యువకుడు 15 ఓట్లు వేయించి భారీ విజయాన్ని అందించి మంత్రికి కానుకగా ఇవ్వాలని కోరారు. 18 నుంచి ఎన్నికల కదనరంగంలో దిగుతామని, బీఆర్ఎస్ సైనికులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాగా, సమ్మేళనంలో పలు గ్రామాల నుంచి 800కుపైగా యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని మరోసారి గెలిపించుకుంటామని యువకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సాబీర్ పాషా, ఎన్నికల యూత్ ఇన్‌చార్జి గంగుల ప్రదీప్, గంగుల హరిహరణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు జినుక సంపత్, నాయిని ప్రసాద్, రాచమల్ల మధు, ఎంపీటీసీలు భూక్య తిరుపతినాయక్, మంద రమేశ్‌గౌడ్, దావ కమల మనోహర్, బీఆర్ఎస్ నాయకులు పిల్లి మహేశ్, పిట్టల రవి, ఉప్పు శ్రీనివాస్, జయప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.



కొత్తపల్లి మండలంలోని చింతకుంట ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్‌లో యువకుల సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

**కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మద్దు**

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పరిపాలనలో పూర్తిగా విఫలమైంది. అక్కడ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. ఇక్కడ ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఎలా ఇస్తారో ఓటర్లు ఆలోచించుకోవాలి. సర్వేలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. ఎన్నికలప్పుడే కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మద్దు. కరీంనగర్ ఇంకా అభివృద్ధి చెందాలంటే తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలి.

**- మంత్రి గంగుల కమలాకర్**



పలు గ్రామాలకు చెందిన యువకులను బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

# పూల పండుగకు వేళాయె..

- ఇక తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు
- నేడు ఎంగిలిపూలతో మొదలు
- ఆడిపాడనున్న ఆడబిడ్డలు
- పూదోటలుగా మారనున్న వాకిళ్లు

**తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్ద పండగ బతుకమ్మ. ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే ముచ్చట గొలిపే గొప్ప వేడుక. పూలనే దేవతగా పూజించే ప్రకృతి సంరంభానికి ప్రతి పల్లె ముస్తాబైంది. ఆడబిడ్డ సిద్ధమైంది. తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ పూల సింగిడి శనివారం నుంచి మొదలు కానుండగా, పల్లెపల్లెనా కోలాహలం నెలకొన్నది.**

**-కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 13**

**ఇంటిల్లిపాదికి సంబురం..**

తెలంగాణలో బతుకమ్మ వచ్చిందంటే ఇంటిల్లిపాదికి సంబురం. ఆశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చేది పితృ అమావాస్య. ఆ రోజును పెత్తరమాసగా జరుపుకుంటాం. అదే రోజు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. పూలను నోటితో ఊది వికసింప చేయడంతో వాటిని ఎంగిలిపూలు పేర్కొంటారు. పొలం గట్లలో ఉన్న పచ్చ తంగేడు, ఎర్ర తంగేడు, ముత్యాల పూలు, గునుగు పూలు, జిల్లేడు పూలు వంటివి సేకరించి బతుకమ్మను అందంగా పేరుస్తారు. మహిళలందరూ బతుకమ్మలను ఒకే చోట పెట్టి ఆడటం, వారి మధ్య బంధాలను బలపరుస్తుంది.

**నేటి నుంచి సద్దుల బతుకమ్మ వరకు..**

బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు పూజిస్తారు. ప్రతి రోజు బతుకమ్మలను ఆడి నిమజ్జనం చేసిన తర్వాత చెరువు గట్టున మహిళలు తమ వెంట తెచ్చుకున్న ఫలహారాలను పంచుకుని ఆరగిస్తారు. ఒక్కో రోజు ఒక్కో రకమైన ఫలహారాన్ని తయారు చేసుకొని వస్తారు. ఒక్కో రోజు ఉపయోగించే ఫలహారాలకు బతుకమ్మల పేర్లు ఉంటాయి. మొదటి రోజు ఎంగిలిపూలతో బతుకమ్మ పెత్తర



అమావాస్య రోజున పేరుస్తారు. చివరి రోజు (9వ రోజు) సద్దుల బతుమక్మ (పెద్ద బతుకమ్మ)తో ఆడుకుని, మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుని వేడుకలను ముగిస్తారు..

**తొమ్మిది రోజుల విశేషాలు..**

తొలిరోజు: ఎంగిలిపూల బతుకమ్మ.. నువ్వులు, నూకలు బెల్లాన్ని ప్రసాదంగా సమర్పిస్తారు.

రెండోరోజు: అటుకుల బతుకమ్మ.. చప్పిడి పప్పు, బెల్లం, అటుకుల ప్రసాదం నైవేద్యంగా పెడతారు.

మూడో రోజు: ముద్దపప్పు బతుకమ్మ.. ముద్ద పప్పు, బెల్లం, పాలతో ప్రసాదం చేస్తారు.

నాలుగో రోజు: నానే బియ్యం.. పాలు, బెల్లం, నానేసిన బియ్యం పప్పుతో ప్రసాదం చేస్తారు.

ఐదో రోజు : అట్ల బతుకమ్మ.. నానబెట్టిన బియ్యాన్ని దంచి అట్లు, దోసలతో ప్రసాదం.

ఆరవ రోజు: అర్రెం.. బతుకమ్మ ఆడరు.

ఏడవ రోజు: వేపకాయ బతుకమ్మ.. సకినాల పిండితో ముద్దలు చేసి నూనేలో వేసిన వంటకాలు.

ఎనిమిదో రోజు: వెన్నముద్దల బతుకమ్మ.. నువ్వులు, వెన్న, బెల్లం, నేతి ప్రసాదం.

తొమ్మిదో రోజు: సద్దుల బతుకమ్మ.. చివరి రోజైన సద్దుల బతుకమ్మకు ఐదు రకాల సద్దులు.. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరి తురుము, నువ్వుల పొడిని ప్రసాదంగా సమర్పిస్తారు.